# భారత ఆర్థిక వ్యవస్థ

**1.** జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ సోలార్ విద్యుత్ పథకం ద్వారా 2021 – 22 నాటికి ఉత్పత్తి చేయదలచుకున్న సోలార్ విద్యుత్ లక్ష్యం ఎన్ని మెగావాట్లు?

1) 1,00,000 MW 2) 10,000 MW 3) 15,000 MW 4) 1,50,000 MW

**2.** భారతదేశంలో సూక్ష్మ, చిన్న, మధ్యస్థాయి (MSME) పరిశ్రమలను వేటి ఆధారంగా నిర్వచిస్తున్నారు?

1) యూనిట్ల అమ్మకం 2) యంత్రాలు, వాటి విభాగాల పెట్టుబడి

3) మార్కెట్ విస్తృతి 4) ఎగుమతుల సామర్థ్యం

**3.** భారత ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) కోసం సేకరించిన ఆహార ధాన్యాలకు చెల్లించే ధరలను ఏమంటారు?

1) కనీస మద్దతు ధరలు 2) సేకరణ ధరలు

3) జారీ ధరలు 4) పరిమిత ధరలు

**4.** జనరల్ అగ్రిమెంట్ ఆన్ ట్రేడ్ ఇన్ సర్వీసెస్ (GATS) ప్రకారం భారతదేశం ఒప్పందం కుదుర్చుకున్న సేవల సంఖ్య ఎంత?

1) 30 2) 31 3) 32 4) 33

**5.** నేషనల్ మిషన్ ఫర్ ప్రోటీన్ సప్లిమెంట్స్ (NMPS) పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 2011 – 12 2) 2012 – 13 3) 2009 – 10 4) 2010 – 11

**6.** సూచనాత్మక ప్రణాళిక విషయంలో (ఇండికేటివ్ ప్లానింగ్) కిందివాటిలో సరైంది ఏది?

ఎ) ఈ విధానాన్ని రష్యా అనుసరించింది (USSR)

బి) ఫ్రాన్స్ దేశంలో ఉపయోగించారు

సి) భారతదేశంలో అన్ని ప్రణాళికల్లో ఉపయోగించారు

డి) దీన్ని భారతదేశం ఎనిమిదో ప్రణాళికలో ప్రవేశపెట్టింది

1) ఎ, బి సరైనవి 2) ఎ, బి, డి సరైనవి

3) బి, డి సరైనవి 4) బి, సి, డి సరైనవి

**7.** ఒక దేశ ఆర్థికాభివృద్ధి సూచిక విషయంలో సరైంది ఏది?

1) జాతీయాదాయం 2) తలసరి ఆదాయం

3) తలసరి ఆదాయం, ఆదాయ పంపిణీ 4) పైవేవీ కావు

**8.** గాడ్గిల్ – ముఖర్జీ ఫార్ములాను కిందివాటిలో దేనికి ఉపయోగించారు?

1) రాష్ట్రాల మధ్య పన్నుల పంపకానికి

2) రాష్ట్రాల ప్రణాళిక నిధుల కేటాయింపులో కేంద్ర సహాయం కోసం

3) గ్రాంట్స్ – ఇన్ – ఎయిడ్ రాష్ట్రాలకు కేటాయించడానికి

4) కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు కోసం రాష్ట్రాలకు చేసే కేటాయింపులు

**9.** గ్రామీణ పరపతి విషయంలో 1982 నుంచి పరోక్షంగా తన ప్రభావం చూపిస్తున్న రీ – ఫైనాన్స్ సంస్థ ఏది?

1) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 2) సహకార పరపతి సంస్థలు

3) నాబార్డ్ (NABARD) 4) ప్రభుత్వ రంగ బ్యాంకులు

**10.** కింది వాక్యాల్లో సరైంది ఏది?

ఎ) వ్యవసాయ రంగంలో సాధారణంగా ప్రచ్ఛన్న నిరుద్యోగిత కనిపిస్తుంది.

బి) గ్రామీణ ప్రాంతాల్లో అల్పజీవన ప్రమాణానికి ప్రచ్ఛన్న నిరుద్యోగిత ప్రధాన కారణం.

సి) భారతదేశ అభివృద్ధిలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత తోడ్పడుతుంది

డి) గ్రామీణ ప్రాంతాల్లో ప్రచ్ఛన్న నిరుద్యోగిత నిర్మూలనకు అవకాశాలు లేవు

1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి 3) ఎ మాత్రమే సరైంది 4) సి, డి సరైనవి

**11.** వ్యవసాయ విధానం విషయంలో ఎనిమిదో ప్రణాళికలో తీసుకున్న చర్యల్లో సరైంది ఏది?

ఎ) భారతదేశ తూర్పు ప్రాంతంలో వ్యవసాయాభివృద్ధిని ప్రోత్సహించడం

బి) వాణిజ్య పంటల ఉత్పత్తిని పెంచడం

సి) హరిత విప్లవాన్ని ఉత్తరాదికి విస్తరించడం

1) ఎ, బి, సి సరైనవి 2) ఎ, బి సరైనవి 3) బి, సి సరైనవి 4) ఎ, సి సరైనవి

**12.** బ్రిటిష్ కాలంలో వ్యవసాయ రంగానికి సంబంధించి కిందివాటిలో ప్రముఖమైంది ఏది?

1) వ్యవసాయ పరపతిని ప్రోత్సహించారు 2) నీటిపారుదల సౌకర్యాలు కల్పించారు

3) వాణిజ్య పంటలను ప్రోత్సహించారు 4) అన్నీ

**13.** కిందివాటిలో బ్రిటిష్ వారు ప్రోత్సహించిన వాణిజ్య పంట ఏది?

1) నల్లమందు 2) నీలిమందు 3) పత్తి 4) అన్నీ

**14.** భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం అనడానికి కిందివాటిలో సరైన సూచిక ఏది?

1) ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థ 2) జనాభా వృద్ధి

3) వ్యవసాయరంగ ప్రాధాన్యం 4) తక్కువ పారిశ్రామిక ప్రగతి

**15.** సామ్యవాదరీతి సమాజ స్థాపన దేని లక్ష్యం?

1) స్వేచ్ఛా ఆర్థిక వ్యవస్థ 2) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

3) ప్రభుత్వ రంగం 4) ప్రయివేట్ రంగం

**16.** ది ఇండస్ట్రియల్ ఎవల్యూషన్ ఆఫ్ ఇండియా ఇన్ రీసెంట్ టైమ్స్ (The Industrial Evolution of India in Recent Times) గ్రంథ రచయిత ఎవరు?

1) దాదాభాయ్ నౌరోజీ 2) వి.కె.ఆర్.వి. రావు

3) డి.ఆర్. గాడ్గిల్ 4) ఎం. విశ్వేశ్వరయ్య

**17.** కింది వ్యాఖ్యల సరైన క్రమాన్ని తెలపండి.

ఎ) దిగుమతి ప్రత్యామ్నాయ వ్యూహం

బి) రెండు దశల్లో రూపాయి మారకపు విలువ తగ్గింపు

సి) రూపాయిని పాక్షికంగా మార్పిడి చేయడం

1) ఎ, సి, బి 2) సి, ఎ, బి 3) ఎ, బి, సి 4) బి, ఎ, సి

**18.** భారతదేశంలో వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్న గ్రామీణ కుటుంబాల శాతం ఎంత?

1) 58% 2) 59% 3) 68% 4) 69%

**19.** భారతదేశంలో మొదట అభివృద్ధి చేసిన ఆధునిక పరిశ్రమ ఏది?

1) ఇనుము, ఉక్కు పరిశ్రమ  2) వస్త్ర పరిశ్రమ

3) సిమెంట్ పరిశ్రమ  4) ఎలక్ట్రానిక్ పరిశ్రమ

**20.** భారతదేశంలో విభజన అనంతరం కింది ఏ పరిశ్రమలు ప్రభావితమయ్యాయి?

1) జనుము, వస్త్ర పరిశ్రమ  2) పంచదార, రబ్బరు పరిశ్రమ

3) పేపరు, ఇనుము – ఉక్కు పరిశ్రమ  4) సిమెంట్ పరిశ్రమ

**21.** భారత ఆర్థిక వ్యవస్థ విషయంలో కిందివాటిలో సరైంది ఏది?

1) వ్యాపార మిగులు ఉన్న ఆర్థిక వ్యవస్థ  2) మూలధన మిగులు ఉన్న ఆర్థిక వ్యవస్థ

3) శ్రామిక మిగులు ఉన్న ఆర్థిక వ్యవస్థ  4) ఆహార ధాన్యాల లోటున్న ఆర్థిక వ్యవస్థ

**22.** కిందివాటిలో భారతదేశంలో లభ్యమయ్యే ముఖ్యమైన శక్తి వనరు ఏది?

1) వంటచెరకు, చార్‌కోల్  2) పెట్రోలియం  3) విద్యుత్  4) అన్నీ

**23.** కిందివాటిలో భారతదేశంలో అత్యంత ముఖ్యమైన వాణిజ్యపరమైన శక్తి వనరు ఏది?

1) పెట్రోలియం  2) బొగ్గు  3) విద్యుత్  4) అణుశక్తి

**24.** కిందివాటిలో విద్యుచ్ఛక్తిని అధికంగా ఉపయోగించుకుంటున్న రంగం ఏది?

1) గృహ రంగం  2) పరిశ్రమల రంగం  3) వ్యవసాయ రంగం  4) ప్రజోపయోగ సేవలు

**25.** కింది ఖనిజాల్లో భారతదేశం దిగుమతి చేసుకుంటున్నది ఏది?

1) మైకా (అభ్రకం)  2) ఇనుప ఖనిజం  3) రాగి  4) మాంగనీస్

**26.** కింది ఖనిజాల్లో భారతదేశం నుంచి అధికంగా ఎగుమతి అవుతున్నది ఏది?

1) రాగి  2) మైకా  3) సీసం  4) జింక్

**27.** ప్రస్తుతం ప్రభుత్వరంగానికి రిజర్వ్ చేసిన పరిశ్రమల సంఖ్య ఎంత?

1) 2  2) 3  3) 4  4) 6

**28.** కిందివాటిలో ప్రభుత్వరంగానికి రిజర్వ్ చేసిన పరిశ్రమలు ఏవి?

ఎ) అణుశక్తి  బి) రసాయనాలు  సి) రైల్వే రవాణా  డి) పౌర విమానయానం

1) ఎ, సి  2) ఎ, డి  3) బి, డి  4) సి, డి

**29.** దండేకర్, రథ్ అంచనాల ప్రకారం 1960 – 61లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న గ్రామీణుల శాతం?

1) 35%  2) 40%  3) 36%  4) 39%

**30.** కిందివాటిలో భారతదేశ పేదరికానికి కారణం కానిది?

1) అధిక జనాభా  2) అధిక సహజ వనరులు

3) ఆదాయ పంపిణీలో అసమానతలు అధికంగా ఉండటం  4) అధిక శ్రామిక శక్తి

**31.** FERA స్థానంలో FEMA చట్టం అమల్లోకి వచ్చిన సంవత్సరం?

1) 1998  2) 2000  3) 2002  4) 2003

**32.** కిందివాటిలో ఏ ప్రణాళికలో నిరుద్యోగ నిర్మూలనను ప్రధాన అంశంగా చేర్చుకున్నారు?

1) రెండో ప్రణాళిక  2) నాలుగో ప్రణాళిక  3) అయిదో ప్రణాళిక  4) ఎనిమిదో ప్రణాళిక

**33.** అంత్యోదయ పథకం కింది ఏ రాష్ట్రంలో ప్రథమంగా ప్రారంభమైంది?

1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్ 3) రాజస్థాన్ 4) ఒడిశా

**34.** జాతీయ పనికి ఆహార పథకం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?

1) 2004, నవంబరు 14 2) 2005, అక్టోబరు 2

3) 2003, ఆగస్టు 15 4) 2006, జనవరి 26

**35.** భారతదేశంలో అధిక జనాభా ఏ వయోవర్గంలో ఉన్నారు?

1) 0 – 14 సంవత్సరాలు 2) 15 – 60 సంవత్సరాలు

3) 0 – 5 సంవత్సరాలు 4) 60 సంవత్సరాలు పైబడినవారు

**36.** భారతదేశంలో కింది ఏ నిరుద్యోగిత ఉంది?

1) చక్రీయ నిరుద్యోగం 2) ప్రచ్ఛన్న నిరుద్యోగం

3) సంఘృష్ట నిరుద్యోగం 4) వ్యవస్థాపూర్వ నిరుద్యోగం

**37.** ప్రచ్ఛన్న నిరుద్యోగితకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) మూలధనం కంటే శ్రమ ముఖ్యకారకంగా ఉండటం

2) శ్రామిక వ్యయం తక్కువగా ఉండటం

3) శ్రమ ఉపాంత ఉత్పాదకత శూన్యంగా ఉండటం

4) పైవేవీకావు

**38.** కిందివాటిలో వృత్తులవారీ విభజనను సూచించేది ఏది?

1) దేశంలో నివసిస్తున్న జనాభా 2) దేశంలో శ్రామిక శక్తి పరిమాణం

3) వివిధ వృత్తుల్లో శ్రామిక శక్తి పంపిణీ 4) దేశంలో అందుబాటులో ఉన్న వృత్తులు

**39.** ఒక దేశ మార్కెట్ పరిమాణాన్ని నిర్ణయించేది ఏది?

1) ఆ దేశ జనాభా ఆదాయం 2) భౌగోళిక విస్తీర్ణం

3) ఆ దేశ జనాభా పరిమాణం 4) ఆ దేశ ప్రభుత్వ ఆదాయం

**40.** 1970 నుంచి అధిక ద్రవ్య సప్లయ్‌కి కారణమవుతున్న ప్రధాన అంశం ఏది?

1) విదేశాలకు ఇచ్చే అప్పులు 2) విదేశాల నుంచి పొందే రుణాలు

3) ప్రభుత్వం ఆర్‌బీఐ ద్వారా పొందే పరపతి 4) ప్రయివేట్ రంగం పొందే బ్యాంక్ పరపతి

**41.** ప్రొఫెసర్ గున్నార్ మిర్డాల్ 'ఏషియన్ డ్రామా'లో చర్చించిన ప్రధాన అంశం?

1) ఆసియా దేశాల్లో పేదరికం 2) ఆసియా దేశాల్లో ఆధునిక పరిశ్రమలు

3) ఆసియా దేశాల్లో నయా వలసవాదం 4) ఆసియా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు

**42.** భారత ప్రభుత్వ బడ్జెట్‌లో కింది ఏ విధమైన లోటు ఎక్కువగా కనిపిస్తుంది?

1) బడ్జెట్ లోటు 2) కోశపరమైన లోటు 3) రెవెన్యూ లోటు 4) ప్రాథమిక లోటు

**43.** పేదరికానికి కారణమైన ఆర్థిక అంశం ఏది?

1) ఆదాయ అసమానతలు 2) తక్కువ వ్యవసాయ ఉత్పాదకత

3) సహజ వనరుల దుర్వినియోగం 4) అన్నీ

**44.** ఆదాయ అసమానతలను రూపుమాపడానికి పన్నుల విధానంలో చేపట్టాల్సిన సరైన చర్య ఏది?

1) నైష్పత్తిక పన్నుల విధానం
2) పురోగామి పన్నుల విధానం
3) తిరోగామి పన్నుల విధానం
4) అధిక పన్నులు విధించడం

**45.** వాస్తవ ఆర్థిక సంక్షేమాన్ని కొలిచే సూచిక ఏది?

1) జాతీయాదాయంలో వాస్తవిక పెరుగుదల
2) తలసరి ఆదాయంలో వాస్తవిక పెరుగుదల
3) ఆదాయ పంపిణీ
4) 2, 3 సరైనవి

**46.** మూలధన సంచయనం అంటే...

1) మూలధన నిల్వకు అదనంగా కలిపింది
2) స్థిర మూలధన వినియోగం
3) పాత మూలధనం స్థానంలో కొత్త మూలధనం
4) మూలధన వస్తువుల ఉద్యోగిత

**47.** మూలధన ఉత్పత్తి నిష్పత్తి అంటే...

1) ఒక యూనిట్ ఉత్పత్తి కోసం అవసరమైన మూలధనం
2) ఒక యూనిట్ ఉత్పత్తి కోసం అవసరమైన కారకాలు
3) ఒక యూనిట్ మూలధనంతో అనేక వస్తువుల ఉత్పత్తి
4) పైవేవీకావు

**48.** జాతీయాదాయానికి అధికంగా దోహదం చేస్తున్నది?

1) వ్యవసాయం
2) పరిశ్రమలు
3) సేవలు
4) విదేశీ సంస్థలు

## జవాబులు

1-1; 2-2; 3-2; 4-4; 5-1; 6-1; 7-3; 8-2; 9-3; 10-1; 11-2; 12-3; 13-4; 14-1; 15-2; 16-3; 17-3; 18-1; 19-2; 20-1; 21-3; 22-1; 23-2; 24-2; 25-3; 26-2; 27-1; 28-1; 29-2; 30-2; 31-2; 32-4; 33-3; 34-1; 35-2; 36-4; 37-3; 38-3; 39-1; 40-3; 41-1; 42-2; 43-4; 44-2; 45-4.; 46-1; 47-1; 48-3.

**రచయిత: దాడి నారాయణరావు**

www.eenadupratibha.net